## కోరికతో రగులుతూ
## చెడిపోవాలనుకున్న
## ఆమె కాపురాన్ని
## అతడెలా చక్కదిద్దాడు?

### గాబుసునూరి వీరయ్యశాస్త్రి కధ

# తీరుతున్న కోరిక

మిత్రుడు రాజారావు క్యాంప్‌కెడుతూ రేపు ఆరవతేదీన మా ఆవిడ ఫ్రెండ్ పెళ్ళట. రాత్రి ఎనిమిదిగంటల ముహూర్తం. పైగా దూరం, కాస్త దగ్గరుండి తీసుకువెళ్ళి తీసుకురా'' అని వెళ్ళాడు.

ఎంతైనా మిత్రుడుగదా! కాదనలేకపోయాను రాజారావు చెప్పిన ఆరవతేదీ వచ్చింది. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో రాజారావు ఇంటికి వెళ్ళాను. రాజారావు భార్య దీప ముస్తాబై సిద్ధంగా వుంది.

''ఆలస్యంగా వచ్చారు'' అంది నన్ను చూస్తూనే. సంజాయిషీ చెప్పుకొని వెంటనే ఆమెను బయలుదేరదీశాను. అదృష్టం బావుండి వెంటనే సిటీబస్ దొరికింది. ఎనిమిదిగంటలకల్లా దీపను పెళ్ళివారింట్లో దింపి గంటలో వస్తానని చెప్పి—అక్కడక్కడా తిరిగి తొమ్మిదన్నర ప్రాంతంలో పెళ్ళివారింటికి వెళ్ళేసరికి దీప భోజనం చేసి సిద్ధంగా ఉంది. నన్ను కూడా భోజనం చేయమందిగానీ వద్దని చెప్పి బయలుదేరాం. బస్టాఫ్‌కు వచ్చిన పావుగంటలో బస్ దొరికింది. అమీర్‌పేటలో బస్ దిగాం. అప్పుడే చివరి బస్ వెళ్ళిపోయిందన్నారు. ఆటోల కోసం చూశాంగానీ దొరకలేదు. దొరికినా అడిగిన ప్రదేశానికి రానన్నాడు. అప్పటికే ఆకాశం పరిస్థితి మారిపోయింది. ఏక్షణలోనైనా మిన్నువంగి నేలమీద పడుతుందేమోనన్నట్లుగా ఉరుముతోంది. దీప కంగారు పడుతోంది.

''నడచి వెళ్ళిపోదాం. అడ్డదారిన పావుగంట నడిస్తే వెళ్ళిపోవచ్చు'' అంది.

సరేనంటూ బయలుదేరి పదడుగులు వేశామోలేదో—వర్షం ప్రారంభమైంది. మా



మూలు వర్షం కాదు, నెత్తిమీద బిందెలతో నీళ్ళు పోస్తున్నట్టుగానే తడిసిపోయాము. పైగా వెడుతున్నది అడ్డదారి. వీధి దీపాలు లేవు. అంతలోనే కరెంటు పోయింది. సరిగా

అదే సమయంలో దీప చేయి నా నడుంచుట్టు బిగుసుకుంది. భయపడుతోంది కాబోల నుకుని అడుగలు వేస్తున్నాను. అంతకంతకూ ఆమె శరీరం నాకు పూర్తిగా తగలసాగిం

ది. నడుస్తూనే ఆమె వక్షాలు నాకు తాకిస్తూంది. ఆమె చేతులు అంతకంతకీ నా నడుంచుట్టూ బిగుసుకుంటున్నాయి. పైగా ఆ చేతులు ఒకచోట నిలవటంలేదు. ఆమె చేష్టలకి నా నరాలు జివ్వుమంటున్నాయి. నా మౌనం ఆమెలో ధైర్యాన్నిచ్చినట్లున్నాయి.

''ఆగు...శేఖర్'' అంది

''ఏమైంది!'' అని అడిగాను. వర్షం పడుతూనేవుంది. చుట్టూ చీకటి...

వెంటనే ఆమె నాకెదురుగా వచ్చి అమాంతం నన్ను కౌగిలించుకుంది. ఆ చర్యకు, ఆమె తెగువకు ఆశ్చర్యపోతూ'' ప్లీజ్... దీపా..ఏమిటిది? అన్నాను.

ఆమె చేతులు మరింత బిగుసుకున్నాయి ఆమె వక్షాలు గట్టిగా నా చేతితో వత్తుకుంటూ '' ప్లీజ్.. కాదనకు అంది. అంత చల్లగాలిలోనూ ఆమె ఊపిరి వెచ్చగా తగులుతూ గిలిగింతలు పెడుతోంది. అయితే దీప ప్రవర్తన నాకు నచ్చలేదు.

''ప్లీజ్... దీప.... కూల్ డౌన్. ముందు ఇంటికి పదా...'' అన్నాను. ఆమె చేతుల్ని విడదీస్తూ.

చీకటి తెరచాటున నా మాటలు విని ఆమె కళ్ళెలా ప్రకాశించాయో ఊహించుకోగలను. వెంటనే ''ఇంటికెళ్ళిన తర్వాత కాదనకూడదు...'' అంది.

''పద..'' అన్నాను. ఆమె నాకు తగులుతూనే నడుస్తోంది. నా చేతిని తనచేతుల్లో నలిపేస్తూ...''శేఖర్.. నీ స్నేహితుడికి గొడ్డులా చాకిరీ చేసి, సంపాదించడమే తప్ప సరసం తెలీదు. కాంప్ కెళ్ళి నెలరోజులు ఉంటారు. ఒక్క ఉత్తరం ముక్క వ్రాస్తారా... లేదు. ఒట్టి మన్నుతిన్న పాము...

..'' అని ఏవో చెబుతోంది. ఇంతలో ఇల్లు వచ్చింది. తలుపుతీసి లోపలికి రమ్మంది.

''దీపా... ఇప్పుడుకాదు.. ఈసారి తప్పకుండా నీకోర్కె తీరుస్తాను. ఇంటిదగ్గర మా ఆవిడ ఒక్కతే ఉంది త్వరగా వెళ్ళాలి...'' అనేసి మరో మాటకు అవకాశమివ్వకుండా వెనుతిరిగి ఇంటికి వచ్చేశాను. ఇంటికి వచ్చేసిన దీప చుట్టూనే ఆలోచనలు....

వారం రోజులు గడిచాయి. మిత్రుడు రాజారావు క్యాంప్‌నుండి రావడం నాల్గురోజులుండి మళ్ళీ క్యాంప్ వెళ్ళడం జరిగిపోయాయి. వారం రోజుల తర్వాత రాజారావింటికి వెళ్ళాను.

''రండి..'' సాదరంగా ఆహ్వానించింది. అయితే ఆమె మాటల్లో, ఆమె చూపుల్లో ఏదో మార్పు. నా వైపు సూటిగా చూడలేకపోతున్నది. తలొంచుకుని ఎదురుగా కూర్చుంది.

''దీపా...''పిలిచాను

ఆమె ఉలిక్కిపడి తలెత్తింది.

ఆమె ముఖంలోకి సూటిగా చూస్తూ'' మొన్న నువ్వడిగినప్పుడు తర్వాత చూస్తానన్నాను. ఈ వారం రోజులు బాగా ఆలోచించాను. పైగా నీ అందమైన ముఖం, నీ వంపుసొంపులు పైగా ఎత్తైన నీ వక్షసంపద... ఈ వారంరోజులు నన్ను ఆశపడేట్టు చేసాయి....రా... నీ కోరిక తీరుస్తాను. నిన్ను నా కౌగిలిలో బంధిస్తాను...'' అని లేచి నిలబడ్డాను.

దీప కంగారుపడతూ లేచి నిలబడింది. భీతహరిణేక్షిణిలా చూసింది. ఏదో చెప్పాలని తెగ తాపత్రయపడిపోతూ.. ఆ తర్వాత లోపలికి వెళ్ళి. రెండు నిమిషాల్లో తరిగి

వచ్చి, ''శేఖర్‌గారూ నన్ను క్షమించండి. నా భర్తనుండి ఎన్నో ఆశించాను. ఆశించింది లభించక దేనికోసమో అర్రులు చాచాను...'' అంటూ చేతిలోవున్న ఉత్తరం నాకందించింది. ఆ ఉత్తరాన్ని చదవసాగాను. అది రాజారావు దీపకు వ్రాసిన ఉత్తరం.

ప్రియమైన దీపకు,

రాజారావు వ్రాయునది క్యాంప్ స్పాట్ నుండి ఉత్తరం వ్రాయడం ఇదే మొదటిసారి అనుకుంటాను. దీపా! ఇన్నాళ్ళూ నిన్ను నిర్లక్ష్యం చేసాను. ఒక భర్తగా నీ అవసరాలు సరిగా పట్టించుకోలేదన్న విషయం చాలా ఆలస్యంగా గుర్తించాను. మన ఊరు వచ్చినప్పుడు మన శేఖర్ ఆనందమయ జీవితానికి భర్త బాధ్యత.. అన్న పుస్తకం ఇచ్చాడు. అది చదివి, నేనెంత మిస్సయ్యానో అనుకున్నాను. దీపా! డబ్బు మనిషికి అవసరం. కానీ డబ్బే జీవితం కాదన్న విషయం తెలుసుకున్నాను. ఇంకో విషయం ఇకపై క్యాంప్ కెళ్ళే అవసరం వుండదు. ఆఫీస్‌లోనే వేయించుకుంటున్నాను. చివరగా ఒక విషయం. ఐ లవ్ యూ... వుంటాను.

నీ రాజారావు

ఉత్తరం చదివి నవ్వుతూ ఆమెకిచ్చాను. నేనాశించిన మార్పు రాజారావులో వచ్చినందుకు—నేనిచ్చిన పుస్తకం దీప జీవితంలో ఆనందం వెల్లి విరిసినందుకు సంతోషిస్తూ—ఆమెనుంచి సెలవు తీసుకుని బయటకు వచ్చాను.

*

